APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 248 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, ఆగస్టు 25, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## బాధితురాలి ఆక్రందనలు ఎవరికీ వినబడలేదా?




కోల్‌కతా : అమానుష ఘటన జరిగిన ఆర్‌జికార్ ఆస్పత్రిలోని సెమినార్ హాల్‌లో ఎలాంటి అంతరాయం, అడ్డంకులు లేకుండా నేరం ఎలా జరిగిందనే విషయమై సిబిఐ ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. సెమినార్ హాల్ తలుపునకు బోల్ట్ విరిగి వుండడాన్ని గమనించింది. దీనిపై విద్యార్థులను ప్రశ్నించగా, కొంతకాలంగా బోల్ట్ పనిచేయడం లేదని, దానిపై ఇంతకుముందు కూడా అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు. తలుపునకు బోల్ట్ లేనపుడు లోపల బాధితురాలు చేసిన ఆక్రందనలు ఎవరికీ వినిపించలేదా అని అధికారులు ఆశ్చర్యపోతున్నారు. పైగా ఎవరూ లోపలకు రాకుండా బయట ఎవరినైనా కాపలాగా పెట్టి వుంటారా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నారు. దీన్ని నిర్ధారించుకునేందుకు వారు సిసి టివి ఫుటేజీని సమీక్షిస్తున్నారు. 9వ తేదీ రాత్రి 2 నుండి 3గంటల మధ్యలో బాధితురాలు సెమినార్ హాల్లోకి ప్రవేశించిందని ప్రాధమిక పరిశీలనలో వెల్లడైంది. సెమినార్ హాల్లో ఆమె పడుకుని వుండగా చూసినట్లు డ్యూటీలో డాక్టరు కూడా తెలిపారు. ఆ రాత్రి హాల్లో పడుకున్నా ఆమె తలుపు వేసుకోకపోవడానికి కారణం బోల్ట్ విరిగి వుండడమేనని, ఇది అందరికీ తెలిసిన విషయమేనని అక్కడి డాక్టర్లు, ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్లు తెలిపారని సిబిఐ అధికారులు చెప్పారు. బాధితురాలితో కలిసి ముందు రోజు రాత్రి డిన్నర్ చేసిన ముగ్గురు జూనియర్ డాక్టర్లు, ఒక ఇంటర్న్‌కు కూడా పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేరంలో వారి పాత్ర వుందా? లేదా? అనేది నిర్ధారించుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## చర్చలతోనే పరిష్కారం !



కీవ్ : యుద్ధాలు, దాడులతో ఏ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోలేమని, చర్చలు, సంప్రదింపులు, దౌత్య మార్గాలతోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌లో తొలిసారి పర్యటిస్తున్న ప్రధాని మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు పక్షాలు ఒక పరిష్కారానికి వచ్చే క్రమంలో కావాలంటే అవసరమైన సాయం అందించడానికి భారత్ సిద్ధంగా వుందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. మోడీ, జెలెన్‌స్కీ సమావేశం అనంతరం కీవ్‌లో జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం బాగా తగ్గిపోయిందని, ఈ నేపథ్యంలో వాణిజ్య సంబంధాలను పునర్నిర్మించేందుకు అంతర్ ప్రభుత్వ సంఘం (ఐజిసి) ఏర్పాటుపై ఇరుదేశాలు దృష్టి సారించాయని అన్నారు. ఈ ఏడాది చివరిలోగా కమిషన్ తొలి సమావేశం జరుగుతుందన్నారు. రష్యా నుండి ఇంధన కొనుగోళ్లు కూడా చర్చకు వచ్చాయన్నారు. ఇంధన మార్కెట్ పరిస్థితులను భారత్ వివరించిందని, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల రీత్యా ధరలు స్థిరంగా, సహేతుకంగా వుండేలా చూడాలంటే కొన్ని తప్పనిసరి నిర్ణయాలు వుంటాయని చెప్పారు. ఇరువురు నేతలు సవివరమైన, పారదర్శకమైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరిపారని జైశంకర్ తెలిపారు. శాంతి ప్రక్రియలో భారత్ పాత్ర వుండాలని ఉక్రెయిన్ కోరుకుంటోందని చెప్పారు. ఎక్కువ సమయం రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలపైనే చర్చించారని తెలిపారు. ఇప్పటివరకు భారత్ 17విడతలుగా ఉక్రెయిన్‌కు మానవతా సాయాన్ని అందజేసిందని మంత్రి చెప్పారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి

**నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి**
**డిసెంబర్ 1వ తేదీ నుంచి నిర్మాణ పనులు ప్రారంభం**
**రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్ల ఖర్చు**
**క్రెడాయ్ సౌత్‌కాన్ 2024 కార్యక్రమంలో మంత్రి నారాయణ**

**అమరావతి,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై ఏపీ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.నాలుగేళ్లలోనే రాజధాని నిర్మాణానికి పూర్తి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు. అభివృద్ధిని ఒక్కచోటే పరిమితం చేయడం తమ ప్రభుత్వం ఉద్దేశం కాదని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానితో పాటు 26 జిల్లాలను కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన క్రెడాయ్ సౌత్ కాన్ 2024 కార్యక్రమానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధ్యమైనంత తొందరగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో ఐఐటీ నిపుణుల కమిటీ నివేదిక అందుతుందని నారాయణ చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు. పాత టెండర్లను క్లోజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం అంచనాలు పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో 41వేల కోట్లకు టెండర్లు పిలిచామని తెలిపారు. ఇప్పుడు 60వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. సాధ్యమైనంత తొందరగా రాజధాని పనులు పూర్తిచేస్తామని స్పష్టత ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతిపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అధికారం చేపట్టిన వెంటనే అమరావతిలో పర్యటించిన ఆయన.. రాజధాని నిర్మాణం దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా చేపట్టారు.కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి




బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసంధిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు.

## పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకున్న రేప్ నిందితుడు..

**ఆ తర్వాత శవమై తేలాడు**

అస్సాం బాలికపై గ్యాంగ్ రేప్ కేసులో ముగ్గురు నిందితులలో ఒక నిందితుడు శవమై తేలాడు. పోలిసు కస్టడీ నుండి తప్పించుకున్న నిందితుడు తఫజుల్ ఇస్లాం చెరువులో దూకి మరణించాడు.శనివారం తెల్లవారుజామున పోలీసులు సీన్ రికన్స్ట్రక్షన్ కోసం తీసుకెళ్లిన క్రమంలో చెరువులో దూకి మరణించినట్లు సమాచారం. ఇస్లాం ను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. 14ఏళ్ళ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటన అస్సాంలోని నాగావ్ జైల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.గురువారం ( ఆగస్టు 22, 2024 ) రాత్రి 8గంటల సమయంలో బాలిక ట్యూషన్ కి వెళ్లి వస్తుండగా.. ముగ్గురు వ్యక్తులు ఆమెపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు ఆమెను చెరువు పక్కన పడేసి వెళ్లిపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న బాలికను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున 3: 30గంటల సమయంలో నిందితుడిని సీన్ రీకన్స్ట్రక్షన్ కోసం తీసుకెళ్లిన సమయంలో కస్టడీ నుండి తప్పించుకొని చెరువులో దూకాడని పోలీసులు తెలిపారు. ఆ వెంటనే సర్చ్ ఆపరేషన్ నిర్వహించి రెండు గంటల తర్వాత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు పోలీసులు.

## 41కి చేరిన మృతుల సంఖ్య



కాఠ్‌మాండూ: నేపాల్‌లో నిన్న జరిగిన ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య 41కి చేరింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్‌కు చెందిన పర్యాటక బస్సులో డ్రైవర్, ఇద్దరు సహాయకులు సహా 43 మంది నేపాల్‌లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూకు బయలుదేరారు. పొఖరా నుంచి ఖాట్మండు వెళుతుండగా ఈ బస్సు లోయలో పడింది. అయితే ఈ బస్సులో 40 మంది భారతీయులున్నట్లు తెలుస్తుంది. రోడ్డు పక్కన 150 అడుగుల లోతున వేగంగా ప్రవహిస్తున్న మార్సయాంగడీ నదిలో బస్సు పడిపోయింది. ఈ ప్రమాదంలో 16 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో 25 మంది చికిత్స పొందుతూ చనిపోయారు. ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. మృతులను మహారాష్ట్ర వాసులుగా గుర్తించారు. భారతీయుల మృతదేహాలను దేశానికి తీసుకురావడానికి ఎయిర్‌ఫోర్స్ విమానం నేపాల్ కు వెళ్లనుంది. ఘటనా స్థలం వద్ద సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో ఎందరు గల్లంతయ్యారన్న వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మరోవైపు భారీ వర్షాలు కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది.

## సెజ్ మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం అందించాం

**అవాస్తవాలు, అబద్దాలు ..జగన్‌కు అలవాటే**
**వివేకానందని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలి**
**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**అనకాపల్లి,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

అవాస్తవాలు, అబద్దాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. శనివారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20,000, పాక్షికంగా గాయపడిన వారికి 10000 ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు పరిహారం గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతులకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. ఎసెన్షియ ప్రమాద ఘటన లో మృతి చెందిన 17 మంది మృతులకు, 36 మందికి క్షతగాత్రులకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు పంపడం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ తెలిసీతెలియకుండా శవాలు మీద పేలాలు ఏరుకున్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. ఎల్జి పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబిల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏమీ ఏర్పాటు చేయలేదన్నారు.




రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవు తుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రస్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు మాజీ జడ్జి అరెస్ట్


ఢాకా: దేశం దాటే ప్రయత్నం చేస్తుండగా.. బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు మాజీ జడ్జిని ఆ దేశ సైనికులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ ఆగష్టు 8వ తేదీన తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అరెస్టు చేశారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నారని అధికారులు తెలిపారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. జర్నలిస్టు దంపతులు ఫర్జానా రూపా, ఆమె భర్త షకీల్ అహ్మద్‌లను కూడా అరెస్టు చేశారు. ఇండియా సరిహద్దులో సిల్హెట్ వద్ద దేశం దాటడానికి మాజీ జడ్జి షంషుద్దీన్ చౌదురి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లడానికి ప్రయత్నించిన షంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు.

# 21వ శతాబ్దపు విజేతగా అమెరికాను నిలుపుతా



షికాగో: తాను అధ్యక్షురాలిగా ఎన్నికైతే అమెరికా వలస విధానాన్ని సంస్కరిస్తామని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ సహా నాటో కూటమి దేశాలకు అండగా ఉంటామని వెల్లడించారు. 21 శతాబ్ది విజేతగా అమెరికాను నిలుపుతానని హామీ ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లో చైనాకు ఆ అవకాశం ఇవ్వబోనని ధీమా వ్యక్తం చేశారు. మాజీ అధ్యక్షుడు, ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. ఆయన నిబద్ధత ఉన్న నాయకుడు కాదని విమర్శించారు. ఆయన ఎన్నికై తిరిగి శ్వేతసౌధంలోకి అడుగుపెట్టే అవకాశం వస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ఆమోదిస్తూ డెమోక్రటిక్ పార్టీ జాతీయ సమావేశం(డీఎన్‌సీ )లో గురువారం ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా తన తల్లి శ్యామలా గోపాలన్‌ను తలుచుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఆమె తనలో విలువలు నింపారని తెలిపారు. "పార్టీ, జాతి, లింగ లేదా మీ బామ్మ మాట్లాడే భాషతో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరపున యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్ష పదవికి మీ నామినేషన్‌ను అంగీకరిస్తున్నాను" అని కమలా హారిస్ ఉద్వేగపూరితంగా పేర్కొన్నారు. డీఎన్‌సీ చివరి రోజు సమావేశానికి ఆమె మద్దతుదారులు పెద్ద ఎత్తున హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. గతంలో ఎదుర్కొన్న విభజన, విద్వేషం వంటి సమస్యలను అధిగమించడానికి ఈ ఎన్నికలు గొప్ప అవకాశమని కమలా హారిస్ తెలిపారు. పార్టీ, వర్గాలుగా చీలిపోకుండా అమెరికన్లుగా కొత్త మార్గాన్ని సృష్టించుకుందామని పిలుపునిచ్చారు. అమెరికాను మరింత బలోపేతం చేస్తానని.. ప్రపంచ నాయకత్వాన్ని త్యజించేది లేదని హామీ ఇచ్చారు.

## నింగిలోకి దూసుకెళ్లిన రీ యూజబుల్ రాకెట్ రూమీ-1



చెన్నై : చెన్నైలోని ఈసీఆర్‌లో తిరువిడంద్రై తీర గ్రామం నుంచి 'రూమీ-1' అనే చిన్న రాకెట్ శనివారం ఉదయం నింగిలోకి దూసుకెళ్లింది. స్పేస్‌జోన్ ఇండియా సంస్థ తయారుచేసిన ఈ రాకెట్ శకలాలను సేకరించి తిరిగి వినియోగించుకోనున్నారు. దాదాపు 80 కిలోల బరువున్న ఈ రాకెట్‌ను హైడ్రాలిక్ మొబైల్ కంటైనర్ లాంచ్‌పాడ్‌పై నుంచి ప్రయోగించారు. ఇది కిలోకన్నా తక్కువ బరువున్న మూడు క్యూబ్ ఉపగ్రహాలు, 50 పికో శాటిలైట్లను మోసుకుని ఉప కక్ష్య పథంలోకి దూసుకెళ్లింది. వాతావరణ పరిస్థితులు, కాస్మిక్ రేడియేషన్, యూవీ రేడియేషన్, గాలి నాణ్యత, తదితరాల్ని క్యూబ్ ఉపగ్రహాలు సేకరించనున్నాయి. నింగిలో కంపనస్థాయి, ఓజోన్ పొర పరిస్థితిని, ఇతర పర్యావరణ పరిస్థితుల్ని పికో ఉపగ్రహాలు గుర్తించనున్నాయి. కంటైనర్ తరహా మొబైల్ లాంచ్‌పాడ్ నుంచి ప్రయోగించిన తర్వాత భూఉప కక్ష్యలోకి ఉపగ్రహాలు వెళ్లేలా రాకెట్ పైకెళ్లింది. అక్కడికి వెళ్లేలోపు శకలాలు తిరిగి భూమికి చేరేలా రాకెట్‌లోనే పారాచూట్లను ఉంచారు. నిర్ణీత దూరం వరకు వెళ్లాక.. శకలాలు కిందకు జారి, భూమికి కొంత ఎత్తుకు చేరేసరికి పారాచూట్లు తెరచుకొని సురక్షితంగా దిగడం దీని సాంకేతికత. సెన్సార్ల సాయంతో ఆ శకలాల్ని సేకరించి తిరిగి మరో రాకెట్ వినియోగానికి వాడతారు. తద్వారా ప్రయోగ ఖర్చు బాగా తగ్గుతుందని స్పేస్‌జోన్ ఇండియా సీఈవో ఆనంద్ మేఘలింగం గతంలో తెలిపారు.

# వక్ఫ్ బిల్లుపై జెపిసిలో వాగ్వాదం

న్యూఢిల్లీ: వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) మొదటి సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్యానెల్‌లోని పలువురు ప్రతిపక్ష సభ్యులు బిల్లులోని నిబంధనలు భావప్రకటన స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, సమానత్వ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. బిల్లులో ప్రభుత్వం ప్రతిపాదించిన 40 సవరణలు రాజ్యాంగ విరుద్ధం, మైనార్టీల హక్కులను హరించేవిగా ఉన్నాయని వారు ఎత్తి చూపారు. ప్రత్యేకించి వివాదాస్పద ఆస్తి యాజమాన్యంపై నిర్ణయం తీసుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం కల్పించే ప్రతిపాదనపై, ముస్లిమేతరులను కూడా వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడంపై ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నిలదీశారు. దాదాపు ఆరు గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో బిజెపి సభ్యులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. చర్చ అర్థవంతంగా జరిగిందని, జెపిసి తదుపరి సమావేశంఈ నెల30 జరుగుతుందని సంయుక్త పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదంబికా పాల్ తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వామపక్షాలతో బాటు కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, వైసిపి, ఎంఐఎం తదితర పార్టీలు వ్యతిరేకించగా, బిజెపి మద్దతు ఇచ్చింది. బిజెపి మిత్రపక్షాలు జెడియు, ఎల్‌జెపి (రామ్‌విలాస్), టిడిపి 'తటస్థ' వైఖరి తీసుకున్నాయి. జెడియు, ఎల్‌జెపి (రామ్‌విలాస్) ముస్లిం సంఘాలు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిష్కరించాలని కోరుతున్నాయి..ఈ నెల



8న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల చివరి రోజున కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో హడావుడిగా ప్రవేశపెట్టిన వక్ఫ్ (సవరణ) బిల్లును జెపిసికి నివేదించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. లోక్‌షభలో బిజెపికి సొంతంగా మెజార్టీ లేకపోవడం, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మద్దతు కూడా కష్టమవుతుందని గ్రహించిన మోడీ సర్కార్ ప్రతిపక్షాల డిమాండ్‌కు తలగ్గింది. సీనియర్ ఎంపి జగదాంబికా పాల్ నేతృత్వంలోని జెపిసిలో పార్లమెంటు ఉభయ సభల నుంచి 31 మంది ఎంపిలు ఉన్నారు. అందులో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జెపిసి తన నివేదికను పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సమర్పించవచ్చని భావిస్తున్నారు.

# బెంగాలీ నటిపై బైకర్ దాడి..

ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన ఘోరమైన అత్యాచార ఘటన తర్వాత 'సిటీ ఆఫ్ జాయ్' ప్రస్తుతం అనేక నిరసనలకు సాక్షిగా నిలుస్తోంది. తాజాగా కోల్‌కతా నగరంలో శుక్రవారం (ఆగస్ట్ 23న) సాయంత్రం బెంగాలీ నటి పాయెల్ ముఖర్జీ (%ఖుఎవశ్రీ వీబనెష్త్రవతీయవవ%) కారు నడుపుతుండగా ఓ బైకర్ దాడి చేశాడు. ఈ మేరకు నటి పాయెల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ సంఘటన గురించి వివరిస్తూ లైవ్ వీడియోను పంచుకున్నారు. "సౌత్ కోల్‌కతాలోని సదరన్ ఎవెన్యూ సమీపంలో ఆమె డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. బైకర్ మొదట అద్దాన్ని పగలగొట్టాడు. దీంతో పాయెల్ తీవ్రంగా గాయపడింది. ఆ భయంకరమైన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ ఏడుస్తూ వీడియో చేసింది. ఒక మహిళపై నడిరోడ్డులో అది కూడా బాగా రద్దీగా ఉన్న ప్రాంతంలో కారును ఆపి దాడి చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని నటి పాయెల్ ముఖర్జీ వీడియోలో చెప్పారు. ఆమె మాటల్లో.."నా భద్రతకు భయపడి నేను బయటకు రావడానికి నిరాకరించడంతో..ఆ వ్యక్తి నా కుడి వైపు కిటికీ అద్దాన్ని కొట్టి, దానిని ముక్కలుగా చేసి, నా చేతికి గాయం చేశాడు. ఇప్పుడు మనం ఎలాంటి సమాజంలో బతుకుతున్నామో అర్థం అవట్లేదు. సాయంత్రం వేళ రద్దీగా ఉండే వీధిలో ఒక స్త్రీపై..ఈ విధంగా దాడి జరిగితే..ప్రస్తుత వాస్తవ పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు తెలియజేస్తుంది. మహిళల భద్రత సమస్యపై కోల్‌కతా నగరం అంతటా ఓ వైపు ర్యాలీలు చేస్తుండగా..మరోవైపు ఈ దాడి ??జరిగింది" అని పాయెల్ తన వీడియోలో వెల్లడించింది. అదే జన సంచారం లేని ప్రాంతంలో ఈ దాడి జరిగి ఉంటే తను ప్రాణాలతో ఉండేదాన్ని కాదని తెలిపింది.పాయెల్ ముఖర్జీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే పాయెల్ కారు తన బైకును రాసుకుంటూ వెళ్లడంతోనే దాడి చేసినట్లు యువకుడు చెప్పాడు. యువకుడు చెప్పినదాంట్లో నిజం లేదని పాయెల్ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే దాడి ఘటన రాజకీయ రంగు పులుముకుంది. బెంగాల్ బీజేపీ పాయెల్ ముఖర్జీ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ సీఎం మమత సర్కార్ పై నిప్పులు చెరిగింది. మహిళలకు కోల్‌కతా నగరం అంటేనే భయపడేలా మమత సర్కార్ వ్యవహరిస్తోందని నిప్పులు చెరిగింది. దీనితో పాటు, దాడి చేసిన ఆ వ్యక్తి బైక్ వివరాలను కూడా నటి పంచుకుంది.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. సీబీఐ కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మళ్లీ వాయిదా వేసింది.ఈ కేసులో సీబీఐ కౌంటర్ దాఖలు చేయలేదు. దాంతో విచారణను కోర్టు సెప్టెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ ను జస్టిస్ సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది.ఈ సందర్భంగా సీబీఐ కౌంటర్ దాఖలు చేయల్సి ఉంది. కానీ చేయలేదు. కేజ్రివాల్ తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ.. కావాలనే సీబీఐ కౌంటర్ దాఖలు ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. సీబీఐ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) ఎస్వీ రాజు వాదిస్తూ..మరో వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని కోర్టుకు విన్నవించారు. ఏఎస్‌జీ విజ్ఞప్తి మేరకు సీబీఐ కౌంటర్ దాఖలుకు గడువు ఇస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.విచారణను సెప్టెంబర్ ఐదో తేదీకి వాయిదా వేసింది. కాగా..లిక్కర్ స్కామ్ కు సంబంధించిన అవినీతి కేసులో సీఎం కేజ్రీవాల్, ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌లను ప్రాసిక్యూట్ చేయడానికి అన్నిరకాల అనుమతి పొందినట్లు ఢిల్లీ కోర్టుకు సీబీఐ తెలియజేసింది.

# ఫార్మాసిటీ మరో ప్రమాదంలో ఒకరు మృతి

**పరవాడ,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**


అనకాపల్లి జిల్లా పరిధిలోని ఫార్మా పరిశ్రమల్లో వరస ప్రమాదాలతో జనం ఉలిక్కిపడుతున్నారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా పరిశ్రమలో ప్రమాద ఘటన మరవకముందే పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ యూనిట్-3లో గురువారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో విధుల్లో ఉన్న విజయనగరం జిల్లా వంగర మండలం కోనంగిపాడుకు చెందిన కెమిస్ట్ కొవ్వాడ సూర్యనారాయణ(36), ఝూర్ఖండ్‌కు చెందిన హెల్పర్లు ఓయబోం కొర్వ(24), రొయా అంగిరియా(22), లాల్‌సింగ్ పూర్తి(24)కి తీవ్ర గాయాలయ్యాయి. ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోయా అంగిరియా(22) శనివారం సాయంత్రం మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి చికిత్స అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు.

## నిరసన పౌరుని ప్రాథమిక హక్కు



కోల్‌కతా : మహిళా డాక్టర్‌ను అత్యాచారం చేసి, చంపేసిన క్రూరమైన ఘటనకు నిరసనగా బెంగాల్ రాష్ట్ర సచివాలయానికి జరపతలపెట్టిన నిరసన యాత్రను అనుమతిస్తూ కలకత్తా హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుని అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన వివిధ తీర్పులను హైకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా ఉటంకించింది. ఆగస్టు 27న పౌర సమాజం జరపతలపెట్టిన రాష్ట్ర సచివాలయ దిగ్బంధనాన్ని నిషేధించాలంటూ శిబ్‌పూర్ వాసి, న్యాయవాది వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. శాంతియుత నిరసనలు పౌరుని ప్రాథమిక హక్కు దీనిని అడ్డుకోజాలం అని న్యాయమూర్తి హరీష్ టాండన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ తోసిపుచ్చింది. ఆగస్టు9న జరిగిన అమానవీయ ఘటనపై రాష్ట్రంలోను, దేశంలోను శాంతియుతంగా నిరసన ర్యాలీలు జరుగుతున్న విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. ఈ కేసును సుమోటోగా విచారణకు తీసుకున్న సుప్రీం కోర్టు పౌర సమాజం చేపట్టే శాంతియుత నిరసనలపై బెంగాల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని హితవు పలికింది. బెంగాల్ సిపిఎం రాష్ట్ర కమిటీ ఈ తీర్పును స్వాగతించింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం మీడియాతో మాట్లాడుతూ, నిరసన ర్యాలీలను అడ్డుకోవడానికి మమత బెనర్జీ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు, నిర్బంధానికి పాల్పడుతోందని విమర్శించారు. శనివారం లాల్ బజార్ నుండి జరపతలపెట్టిన నిరసన ప్రదర్శనను యథావిధిగా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ వేధింపులను లెక్క చేయకుండా విద్యార్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థినిపై సామూహిక అత్యాచారం




గౌహతి : అస్సాం నాగోస్ జిల్లాలో పదో తరగతి బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. 14 ఏళ్ల బాలిక ట్యూషన్ ముగిసిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తుండగా, గురువారం సాయంత్రం ముగ్గురు దుండగులు అడ్డుకుని, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న బాధిత బాలికను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధిత బాలికకు స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి, అనంతరం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనను నిరసిస్తూ శుక్రవారం డింగీ పట్టణంలో స్థానికులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని అస్సాం సిఎం హేమంత బిశ్వశర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్





### త్వరితగతిన సిద్ధం చేయండి
### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 24(పీపుల్స్ మోటివేషన్):**

వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి తగు మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో వరుస ఏటీఎం చోరీలు

### హర్యానా ముఠాను పట్టుకున్న పోలీసులు

**అనంతపురం,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరుసగా జరుగుతున్న ఏటీఎం చోరీల కేసును అనంతపురం జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ చోరీలలో పాల్గొన్న మోస్ట్ డేంజరస్ హర్యానా ముఠాలోని కొందరు కీలక నిందితుల్ని అనంతపురం పోలీసులు ఆ రాష్ట్రంలోనే అరెస్టు చేసి ఏపీకి తరలించారు. గత కొద్ది రోజులుగా అనంతపురం జిల్లాలో హైవే లకు పక్కనే ఉన్న ఏటీఎంలను ఈ హర్యానా ముఠా టా÷-గ్గ÷ట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. ఎటీఎం దొంగతనాలకు పాల్పడే నిందితులు ప్రధానంగా హర్యానా రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరు లారీలలో హైవేలపై తిరుగుతూ వారి పని నిమిత్తం వెళ్తూ ఉంటారు. లారీలో వెళ్తూ ఉన్నప్పుడు వీరు చోరీ చేయాల్సిన ఏరియాలో ఒక నిఘా ఏర్పాటు చేసుకుంటారు. మెగా ఏర్పాటు చేసుకున్న అనంతరం ఆ ముఠా సభ్యులు రాత్రి సమయాల్లో ఎక్కువ జనావాసం లేని టైంలో హైవే పక్కన లారీ ఆపి వారితో తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లు, రాడ్లు, గోడకు పెయింటింగ్ వేసే స్ప్రేలతో ఏటీఎంలోకి చొరబడతారు. సీసీ కెమెరాల్లో కనిపించకుండా ముందుగానే వారి వెంట తెచ్చుకున్న స్ప్రే తో సిసి కెమెరాలకు స్ప్రే చేస్తారు. అనంతరం వారి దగ్గర ఉన్న ఇనుప రాడ్లు గ్యాస్ కట్టర్లతో ఏటీఎంను పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్తారు. ఇదంతా కూడా కేవలం 10 నిమిషాల్లోనే వారి పనిని ముగించుకొని తిరిగి వెళ్ళిపోతారు. హర్యానా దొంగల ముఠా ఎక్కువ ఎస్బిఐ ఏటీఎంలోనే టా÷-గ్గ÷ట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఎస్బిఐ బ్యాంకుకు ఖాతాదారులు అధికంగా ఉండడం, లావాదేవీలు అదే స్థాయిలో నిర్వహిస్తూ ఉండడం వల్ల ఏటీఎం కేంద్రాలలోని మెషిన్లలో నగదు నిల్వ కూడా ఎక్కువ మొత్తంలో ఉంచుతారని, పెద్దగా సెక్యూరిటీ గార్డులు ఉండరని, ఎస్బిఐ ఏటిఎం కేంద్రాలను ఎంచుకుంటారు. ముఠా మొత్తం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. పైగా స్నేహితులు కూడా, వీరిలో కొందరు పాత నేరస్తులు కూడా ఉన్నారు. రాబిన్, సద్దాం, టౌసిఫ్ లు చిత్తూరు జిల్లా గుడిపాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ఏటీఎం కేంద్రం చోరీలో నిందితులు. అనంతపురం జిల్లాలో జరిగిన తరహానే అక్కడి ఏటీఎం సెంటర్లో దొంగతనం చేసి రూ. 25,98,400/- నగదు ఎత్తుకెళ్లారు. ర్యానా దొంగల ముఠా ఏటీఎంలో చోరీ చేసిన నగదును రికవరీ చేయడం ఎంతో కష్టమని పోలీసులు వెల్లడించారు. వీరు వారు అనుకున్న ఏటీఎం నుంచి నగదు చోరీ చేసి వీరి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరు 5000 రూపాయలు తీసుకొని మిగతా డబ్బు అంతా కూడా ఇంకొకరికి ఇచ్చి వారి రాష్ట్రానికి పంపిస్తారు. వీరంతా మళ్లీ వారి రాష్ట్రంలోని వారి సొంత గ్రామాలకు వెళ్లిన తరువాత చోరీ చేసిన నగదును సమానంగా పంచుకుంటారు. ఎవరైనా కూడా పోలీసులు నిందితులను అరెస్టు చేయడానికి వెళితే ఆ ఊరంతా కూడా ఏకమై వారిని కాపాడుతుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర పోలీసుల సహాయంతో ఎంతో కష్టం మీద ఏటీఎం చోరీల నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఇందులో దాదాపు 30 లక్షల పైగా నగదు చోరీ అయితే కేవలం రెండు లక్షల మాత్రమే పోలీసులు రికవరీ చూపించారు. రెండు లక్షల తో పాటు ఒక లారీ గ్యాస్ కట్టర్లు ఇనుప రాడ్లు స్ప్రే సిలిండర్, 2 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ముఠా సభ్యులను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.



# జైలునుంచి పిన్నెల్లి విడుదల

### ఘనంగా స్వాగతించిన వైకాపా శ్రేణులు
### అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టారన్న కాకాణి

**నెల్లూరు,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో ఆయనకు శుక్రవారం ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా.. శనివారం బెయిల్ పత్రాలు జైలు అధికారులకు అందడంతో ఆయన్ను విడుదల చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన ఆయనకు వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పిన్నెల్లిని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్‌తో పాటు ఇతర స్థానిక నేతలు, కార్యకర్తలు ఆయన్ను పరామర్శించారు. అనంతరం పిన్నెల్లి కారులో బయలుదేరి మాచర్లకు వెళ్లిపోయారు. కాగా, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున పాల్వాయిగేట్ సమీపంలోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన కేసుతో పాటు, పోలీసులపై దాడి కేసులో పిన్నెల్లిని జూన్ 26న పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగానే ఉన్నారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని పిన్నెల్లి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం శనివారం పిన్నెల్లికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.50 వేలు విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని.. పాస్ పోర్ట్ అప్పగించాలని తెలిపింది. అలాగే, ప్రతీ వారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎదుట సంతకం చేయాలని ఆదేశించింది. బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి పిన్నెల్లి విడుదలవుతున్న సందర్భంగా అక్కడకు పరామర్శకు వెళ్లిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని.. చంద్రబాబును విమర్శించిన వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. ఇలాగే చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు ఓడిపోతే హైదరాబాద్ వెళ్లిపోతారని అధికారులు ఇక్కడే ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. 'హైకోర్టు ఆదేశాలతో పిన్నెల్లి జైలు నుంచి విడుదలయ్యారు. పిన్నెల్లి వరుసగా నాలుగుసార్లు మాచర్ల నుంచి విజయం సాధించారు. అలాంటి వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గం. ఆయన ఏం నేరం చేశారని దాదాపు 2 నెలలు జైల్లో పెట్టారు.?. కేసులకు మేం భయపడం. చాలాచోట్ల ఈవీఎంలు ధ్వంసం చేసినా పిన్నెల్లిపై మాత్రమే కేసు పెట్టారు. ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసి మళ్లీ జైలుకు పంపించాలని ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు ఈ విధంగా చేస్తే భవిష్యత్తులో అవన్నీ మళ్ళీ పునరావృతమవుతాయి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలి. అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం అని కాకాణి పేర్కొన్నారు.

# వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ

### 20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత

**హైదరాబాద్,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

ఆపదలో ఉన్నామంటే నేనున్నానంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతులమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్?తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

# ఉచిత హోమియో వైద్య శిబిరం విజయవంతం

### నేషనల్ ఆయుష్ మిషన్ సహకారంతో తెలంగాణ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో



**పెబ్బేరు, ఆగస్టు 24 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధి రామాపురం గ్రామంలో శనివారం, నేషనల్ ఆయుష్ మిషన్, సహకారంతో,తెలంగాణ ఆయుష్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ పెబ్బేరు ఆధ్వర్యంలో రామాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.రోగులకు బిపి, షుగరు, పరీక్షలు చేశారు. కీళ్ల వ్యాధులు, చర్మ రోగాలు, నడుము నొప్పి, మలబద్ధకం, మెడ నొప్పులు, పలు రకాల దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు నిర్వహించి, ఉచిత హోమియో మందులు పంపిణీ చేసివైద్య శిబిరంలో 95 మందికి పరీక్షలు చేశామని, డాక్టర్ జి వసుంధర, మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు జి గోపాల్ గౌడ్, పి సురేందర్, ఏఎన్ఎం వెంకటమ్మ, రాములు ఎస్సీ ఎస్. ఆశ్రిన్ బేగం, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనత

### తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి

**విశాఖపట్టణం,ఆగస్టు 24(పీపుల్స్ మోటివేషన్):**

విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా.. మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. మెడ్‌టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెకె ఆర్టీ-పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్‌కి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.

# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

### ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి
### కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

రాయ్‌పుర్,ఆగస్టు 24(పీపుల్స్ మోటివేషన్): మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విశాఖపట్టణం,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఉత్తర బంగాళాఖాతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## కోర్టులో కంటతడి పెట్టుకున్న హత్యాచార నిందితుడు

**తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగం**

**కోల్‌కతా,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగానికి గురయ్యాడు. కేసులో నిందితుడు, అనుమానితులపై పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కోల్‌కతో కోర్టులో సంజయ్‌రాయ్‌ని సీబీఐ హాజరుపరిచినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పాలీగ్రాఫ్ టెస్ట్‌కు ఎందుకు సమ్మతి తెలుపుతున్నావని రాయ్‌ని కోర్టు ప్రశ్నించినప్పుడు అతను కంటతడి పెట్టాడు. తాను అమాయకుడినని బలంగా నమ్ముతున్నందునే లై-డిటెక్టర్ టెస్ట్‌కు అంగీకరించానని చెప్పాడు. నేను ఎలాంటి నేరం చేయలేదు. నన్ను ఇరికించారు. పాలిగ్రాఫ్ టెస్ట్‌లో ఆ విషయం బయటపడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశాడు. అనంతరం రాయ్‌కి పాలీగ్రాఫ్ టెస్ట్ చేసేందుకు కోర్టు అనుమతిస్తూ, 14 రోజుల జ్యుడిషిల్ కస్టడీకి ఆదేశించింది. సంజయ్ రాయ్‌తో పాటు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్, మరో ఐదుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

## ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలు

**మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ కేసు**

**కోల్‌కతా,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్) :**

ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు భారీగా జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ శనివారం కేసు నమోదు చేసింది. ప్రొ. ఘోష్‌పై కేసు నమోదు చేయాలని కోల్‌కతా హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసు నమోదు చేసింది. ప్రొ. సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాటిపై సీబీఐ విచారణ జరపనుంది. దాంతో సిట్ అధికారులు శనివారం ఉదయం కోల్‌కతాలో నిజాం ప్యాలెస్‌లోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి.. ప్రొ. ఘోష్‌కు సంబంధించిన అన్ని పత్రాలు అందజేసినట్లు సీబీఐ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అలాగే ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని అలీపూర్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు అందజేసినట్లు సీబీఐ వివరించింది. ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్ హయాంలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీలో భారీగా ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ కేసును సిట్ నుంచి సీబీఐకి బదిలీ చేయాలని ఇటీవల కోల్‌కతా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తునకు సంబంధించిన పత్రాలను సీబీఐకి సిట్ అధికారులు అందజేశారు. సందీప్ ఘోష్ ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ ఆ కాలేజీ మాజీ డిప్యూటీ సుపరింటెండెంట్ ఆక్తర్ అలీ కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈడీతో విచారణ జరపాలని ఆయన తన పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ కేసు విచారణ జరిపి మూడు వారాల్లో నివేదిక సమర్పించాలని సీబీఐకు కోల్‌కతా హైకోర్టు స్పష్టం చేసింది. రోవైపు ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శనివారం ప్రొ. సందీప్ ఘోష్‌తోపాటు మరో ఆరుగురుకి సీబీఐ పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఆగస్ట్ 9వ తేదీన ఈ కాలేజీలో 32 ఏళ్ల ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.అతడితోపాటు ఆ రోజు ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు సీబీఐ పాలీగ్రాఫీ పరీక్షలు నిర్వహించింది. ఈ హత్యాచార ఘటన జరిగిన కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేశారు. దీంతో మమతా బెనర్జీ ప్రభుత్వం ఆయన్ని మరో కీలక పదవిలో నియమించింది. ఈ నియామకంపై హైకోర్టు స్పందించింది. ఆయన్ని దీర్ఘ కాలిక సెలవుపై పంపాలని ఆదేశాలు జారీ చేసింది.

## మైనార్టీలు లక్ష్యంగా బుల్‌డోజ్ చర్యలు

**అధికార బిజెపిపై మండిపడ్డ ఖర్గే**

**న్యూఢిల్లీ,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ యాక్షన్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, బుల్డోజర్ చర్యలతో పౌరుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారంటూ బీజేపీపై మండిపడ్డారు. ఒక వ్యక్తి ఇంటిని కూల్చేయడం, అతని కుటుంబానికి నిలువ నీడ లేకుండా చేయడం రెండూ కూడా అమానవీయం, అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాలు పదేపదే మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 'రూల్ ఆఫ్ లా' ప్రకారం పాలన సాగే సమాజంలో ఇలాంటి చర్యలకు తావులేదని ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సహజన్యాయం స్థానంలో అరాచకం చోటుచేసుకోరాదని, నేరాలను పరిష్కరించాల్సింది కోర్టులే కానీ, రాష్ట్ర ప్రభుత్వాల బలప్రయోగాలు కాదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయకపోవడం, బుల్డోజర్ చర్యలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కాంగ్రెస్ నేత హాజి షెహజాద్ అలీ బంగ్లాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం బుల్డోజర్‌తో కూల్చివేసిన నేపథ్యంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు చేశారు. భోపాల్‌లో ఇటీవల పోలీసు అధికారులపై రాళ్లు రువ్విన ఘటనలో హాజీ షెహజాద్ అలీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు.

# ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఏపీకి తీరని అన్యాయం

**సభ్యత్వ నమోదుతో బిజెపిని బలోపేతం చేయాలి**
**ఎంపీ సీఎం రమేష్ పిలుపు**

**విశాఖపట్టణం, ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

వైసిపి ప్రరుభుత్వం గత ఐదేళ్లలో ఏపీకి తీరని అన్యాయం చేసిందని ఎంపీ సీఎం రమేష్ ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరమని తెలిపారు. సభ్యత్వ నమోదును నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని, పార్టీ పైన ఆసక్తి ఉన్నవారిని సభ్యులుగా తీసుకోవాలని కోరారు. ప్రజలకు బీజేపీ పార్టీ ప్రయోజనాలను, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయలను వివరించి బీజేపీ పట్ల ఆకర్షితుల ఏవిధంగా నాయకుల కృషి చేయాలని అన్నారు.తాను విశాఖ జిల్లాలోనూ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఎంపీ సీఎం రమేష్ వెల్లడించారు. ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని జగన్మోహన్ రెడ్డి అనడం దుర్మార్గమని బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. ప్రమాదాన్ని జగన్మోహన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. బాధితులు ఆశ్చర్యపోయే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షతగాత్రులను పరామర్శించి నష్టపరిహారం అందజేశారని అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాల పురావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమిక్ష సమావేశం నిర్వహిస్తుందని విష్ణుకుమార్ రాజు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి అభ్యర్థి బరిలో లేకపోవడంతో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎన్నికయ్యారని అన్నారు. బొత్స కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపితే హర్షించే వాళ్లమని చెప్పారు. జగన్ గత ఐదేళ్లలో అన్నింటిలోనూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాధనంతో రుషికొండలో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారని విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. రుషికొండా భవనలు వివరాలు తెలపమని ఏపీటీడీసీకి త్వరలో లేక రాస్తానని చెప్పారు. కాంగ్రెస్ దేశానికి చేస్తోన్న దుర్మార్గాన్ని ప్రజలు తెలుసు కోవాలని అన్నారు. జమ్మూ/ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కాశ్మీర్‌లో రెండు జెండాలు ఉండాలని కోరుకుంటోందని అన్నారు. ఇది దేశప్రజలెవ్వరూ హర్షించరని అన్నారు. వారితో రాహుల్ గాంధీ కలిసి ఎన్నికలకు వెళ్లడం దుర్మార్గమని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖలో ఊహించని పరిణామాలను చూస్తున్నామని.. పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కాకూడదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు తెలిపారు. ఫార్మా ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాధితులను పరామర్శించారని అన్నారు. ఫార్మా కంపెనీలో ప్రమాదాలను సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై నిన్న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు జరిగాయని సోము వీర్రాజు వివరించారు. గత ఐదేళ్ల పరిపాలనపై అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలింరని అన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లను గ్రామపంచాయతీలకు విడుదల చేసిందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జగన్మోహన్ రెడ్డి నీరుగార్చారని సోము వీర్రాజు ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వానికి గ్రామీణ అభివృద్ధిపై అవగాహన లేదన్నారు. విశాఖపట్నం అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం చురుకైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి రూ.500 కోట్లు పెట్టి విలాసవంతమైన భవనం నిర్మించుకున్నారు తప్ప విశాఖను అభివృద్ధి చేయలేదని సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు.



## దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

**36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత**
**ప్రత్యేక ఆపరేసన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్**
**హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం.హైదరాబాద్ నగరంలో ట్రేడింగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చా÷-టర్డ్÷డ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడింగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

## వెంకయ్య స్వామికి సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

**నెల్లూరు, ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వెంకయ్య స్వామి 42వ ఆరాధన మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలను దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ... భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమానికి వచ్చే భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వెంకయ్య స్వామి ఆశీస్సులతో సర్వేపల్లి నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగి ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

## నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు

**రాష్ట్రంలో పచ్చదనం పెవపొందించే లక్ష్యం**
**అటవీ అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం**

**అమరావతి,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి కోసం తొలి విడతగా కేంద్రం రూ.15.4 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరులో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్నంలో నగరవనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అటవీ శాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు.

## ఐదేళ్లలో ఒక్క సేఫ్టీ ఆడిట్ కూడా లేదు

**సెజ్ ప్రమాదాలపై ఎంపి శ్రీభరత్**

**విశాఖపట్టణం, ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు సేఫ్టీ ఆడిట్ ఎందుకు చేయలేదని ఎంపీ శ్రీ భరత్ ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీకన్నా ఎక్కువ ఫార్మా పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. అక్కడ బారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ అక్కడ ఎక్కువ ఎందుకు ప్రమాదాలు జరగడం లేదో ఆలోచించాలని తెలిపారు. అబద్దాలు వందసార్లు చెప్పినా అది నిజం అయిపోతుందా అని నిలదీశారు. తమ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాలేదు కానీ తమపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని శ్రీ భరత్ మండిపడ్డారు.ఎల్జీ పాలిమర్స్ ఘటన సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ చాలా మాటలు చెప్పారని... ఏమైనా నెరవేర్చారా అని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. చంద్రబాబును విమర్శించే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని అన్నారు. జగన్‌కి ఈ జన్మలో బుద్ధి రాదని రామకృష్ణ బాబు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా మారాలని కోరుతున్నామని ఎమ్మెల్యే గండి బాబ్జి తెలిపారు. పాలిమర్స్ ఘటన తర్వాత చనిపోయిన బాధితులకు సైతం జగన్ న్యాయం చేయలేదని అన్నారు. ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో బుద్ధి చెప్పినా.. జగన్ మాట, వ్యవహార తీరు మారట్లేదని గండి బాబ్జి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఆగస్టు । 25 । 2024

జనరల్ న్యూస్ 05

# వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేశాం**
**ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగం ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. 'నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు' అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



'పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్' ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. ప్లలె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36? డెంగీ కేసులు అధికంగా నమోదయ్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. మీకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతోమంది కుటుంబాల్లో అంతులేని దుఃఖాన్ని మిగిలించిందని అన్నారు. ఈ మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని స్పష్టం చేశారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మరణించిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటే ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్య ఆరోగ్యశాఖపై అత్యవసర సమీక్ష నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## త్వరలోనే అందుబాటులోకి చర్లపల్లి స్టేషన్

**పూర్తి కావచ్చిన ఆధునీకరణ పనులు**
**కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్) :**

చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకు 27శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయం కల్పించేందుకు పెద్ద ఎత్తున ట్యాంకులను సైతం సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్త ఎ÷-లాట్ ఫామ్స్, లిఫ్టలు, వైయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్?లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరో వైపు రైళ్లలో జనరల్ బోగీలను సైతం పెంచనున్నట్లు తెలిపారు. దశల వారీగా జనరల్ బోగీలు పెంచి.. ప్రయాణిలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## మన్యం జిల్లాలో విషాదం

**డెగీతో తల్లీకూతుళ్ల మృతి**

**పార్వతీపురం,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

డెంగీ జ్వరంతో తల్లీకుమార్తె మృతి చెందిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బిత్రపాడు పంచాయతీ బట్లభద్ర గ్రామంలో చోటు చేసుకుంది. ఇదే గ్రామంలో 15 రోజుల క్రితం మరో వ్యక్తి డెంగీతో మరణించారు. బట్టభద్ర గ్రామానికి చెందిన మేరువ పరంధామ భార్య మేరువ దుర్గ (47), కుమార్తె చైతన్య (20) డెంగీ జ్వరం బారిన పడ్డారు. కొద్దిరోజులుగా పార్వతీపురంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో దుర్గ చికిత్స పొందారు. జ్వరం తగ్గకపోవడంతో విజయనగరంలోని తిరుమల-మెడికవర్ ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమించి శుక్రవారం వేకువజామున మరణించారు. కుమార్తె కూడా శ్రీకాకుళంలోని మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఒకేరోజు ఇద్దరూ మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన అల్లు వెంకట నాయుడు ఇటీవల డెంగీతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. డెంగీ మరణాల సమాచారం తెలుసుకున్న మాదలంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తనూజ? బట్టభద్ర గ్రామ పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ నిలిపేయాలి

**సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్**

**అమరావతి,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు పక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. అప్పుడు అదానీ, షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టింది. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించింది. హైకోర్టులో పిటీషన్లు వేశారు. నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల పక్రియను కొనసాగిస్తున్నది. విజయవాడతో సహా పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు, ప్రభుత్వ కార్యాలయాలలోను మీటర్లు బిగిస్తున్నారు .తదుపరి నివాస గృహాలకు మీటర్లు బిగించే పక్రియకు సిద్ధమవుతున్నారు. మొదటి దశలో వ్యవసాయం పంపు సెట్లకు మీటర్ల పేరుతో క్రమంగా ఉచిత విద్యుత్తుకు ఎసరుపెట్టే ప్రమాదం ఉంది. నివాస గృహాలకు మీటర్లతో ప్రీపెయిడ్ పద్ధతి, విద్యుత్ వాడే సమయాన్నిబట్టి అదనపు చార్జీలు, మీటర్ల ఖర్చును వినియోగదారులపై వేయటం తదితర రూపాల్లో భారం పడుతుంది. వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వాదేశాలకు లొంగిపోయింది. గతంలో వ్యతిరేకించిన మీటర్లనే కొనసాగించడం వాగ్దాన భంగమే అవుతుంది. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతోనే కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోంది. వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది అని వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద

**నిజామాబాద్,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి 29వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 90 టిఎంసిలు ఉండగా శనివారం సాయంత్రం వరకు 1082.3 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఏఈఈ రవి తెలిపారు. ఆయకట్టు పంటల సాగుకు కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు.ప్రాజెక్టు నుండి ప్రధాన కాలువ కాకతీయకు 3000 క్యూసెక్కులు, లక్ష్మి కాలువకు 50 క్యూసెక్కులు, మంచినీటి అవసరాలకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1090.60 అడుగులు 78.868 టిఎంసిలుగా ఉందని అన్నారు. ఒకటి జూన్ నుండి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 52.599 టిఎంసిల నీరు వచ్చి చేరిందని, ఒకటి జూన్ నుండి ఇప్పటి వరకు 9.096 టిఎంసిల నీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.



## మహిళా కండక్టర్ నిజాయితీ


**బస్సులో మరచిపోయిన నగదు సంచీ అందచేత**

**సిద్ధిపేట,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్):**

విధి నిర్వహణలో టీజీఎస్‌ఆర్టీసీ బస్ కండక్టర్ దేవమ్మ నిజాయతీ చాటారు. రాజమణి అనే ప్రయాణికురాలు మరిచిపోయిన నగలు, నగదును తిరిగి చేరవేశారు. దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దుబ్బాక బస్ స్టేషన్ నుంచి కామారెడ్డికి బయలుదేరింది. ఆ బస్సులో రాజమణి అనే ప్రయాణికురాలు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.3000 నగదు కలిగిన సంచితో కామారెడ్డి జిల్లా యాడారం గ్రామానికి వెళ్తేందుకు బస్సు ఎక్కారు. గ్రామానికి రాగానే ఆమె బస్సు దిగి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నగలు, నగదు సంచిని మరిచిపోయింది. బస్సులో సంచి కనబడటంతో బీబీపేట స్టేజి వద్ద ఆ సంచిని గమనించిన కండక్టర్ దేవమ్మ.. దాన్ని తెరిచి చూశారు. అందులో బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తించారు. కండక్టర్ దేవమ్మ నగలు, నగదు ఉన్న సంచిని దుబ్బాక డిపో మేనేజర్ సుఖేందర్‌కు అప్పగించారు. ప్రయాణికురాలి వివరాలను వాకాబు చేసి నగలు, నగదు ఉన్న సంచిని బాధితురాలు రాజమణికి ఆర్టీసీ అధికారులు అందజేశారు. సుమారు రెండున్నర లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను, నగదును అందజేసినందుకు దేవమ్మ , డ్రైవర్లను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## రాత్రికిరాత్రే ధనవంతుడి కావాలన్న కోరిక

**అప్పులు చేసి మార్కోట్లో నష్టపోయిన యువకుడు**
**సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య**



**మంచిర్యాల,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్) :**

జీవితంలో ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆశించి మోసపోయాడో యువకుడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఓ యువకుడి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో చూడాలనుకున్న అతని ఆశలు అడియాశలయ్యాయి. చివరికి.. కన్నవారికి, భార్యాబిడ్డకు దూరమై పుట్టెడు శోకాన్ని మిగిల్చాడు. ఆత్మహత్యకు పాల్పడే ముందు అతను తీసుకున్న సెల్ఫీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో తప్పటడుగులు వేసే ఎంతో మందికి ఈ వీడియో ఓ గుణపాఠం. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుణక్క నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్ (29)కి భార్య, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. తన కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలని కలలుగన్నాడు. అందులో భాగంగా.. మూడేళ్ల నుంచి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో బాగానే లాభాలు ఆర్జించాడు. స్టాక్ మార్కెట్‌లో పట్టు సాధించానని ఫీలయ్యాడు. తండ్రి వద్ద రూ.2లక్షలు, స్నేహితుడి సోదరుడి వద్ద రూ.2లక్షలు.. ఇలా తెలిసిన వారి వద్ద రూ.లక్షల్లో అప్పులు చేశాడు. ఇవి కాక.. రుణయాప్‌ల ద్వారా మరికొంత లోన్ తీసుకుని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాడు. ఆ డబ్బంతా పోయింది. అప్పుల వాళ్ల తాకిడి, లోన్ యాప్ నిర్వాహకుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. పరువుగా బతికే కుటంబం.. అప్పులోళ్లు ఇంటికొచ్చి అడిగితే ఏమైనా ఉందా?. తల్లిదండ్రులకు, భార్య బిడ్డకు ముఖం చూపించగలనా? ఇలా తనలో తానే ఎంతో మథనపడ్డాడు. నీపై కేసు వేస్తా, ఇంటి కొచ్చి గొడవచేస్తాం అని లోన్‌యాప్ నిర్వాహకులు మెడపై కత్తిపెట్టినంత పనిచేశారు. దీంతో పరువుపోతుందని భయపడిన శ్రీకాంత్ ఆత్మహత్యే శరణ్యమని భావించాడు. ఆర్థికంగా ఎదగాలని ఆశపడిన తాను జీవితంలో ఓడిపోయానని, కుటుంబ పరువు తీయడం ఇష్టంలేక చనిపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో తాను స్టాక్ మార్కెట్‌లో ఎలా నష్టపోయింది, ఎవవెవరి దగ్గర ఎంత డబ్బులు తీసుకున్నది వీడియోలో వివరించాడు. మీ అప్పు తీర్చే దారిలేక చనిపోతున్నా.. నన్ను క్షమించండి. మా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టొద్దంటూ వేడుకున్న తీరు.. వీడియో చూసిన వారిని కంటతడి పెట్టించింది. శ్రీకాంత్ భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

**ఖమ్మం,ఆగస్ట్24(పీపుల్స్ మోటివేషన్) :**

విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సూచించారు. బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారం ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు. ఐటీసీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఐటీసీ ఉన్నతాధికారి చెంగల్ రావు, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## త్వరలో ఐపీఓకి బ్లాక్‌స్టోన్ కంపెనీ




బ్లాక్‌స్టోన్‌కు చెందిన డైమండ్ గ్రేడింగ్ కంపెనీ ఇంటర్నేషనల్ జెమ్మలాజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఇండియా) ఐపీఓ ద్వారా రూ.4 వేల కోట్లు సేకరించడానికి రెడీ అయ్యింది. ఐపీఓ ప్రిలిమినరీ పేపర్లను సెబీ వద్ద ఫైల్ చేసింది. ఫ్రెష్‌గా షేర్లను ఇష్యూ చేయడం ద్వారా రూ.1,250 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద మరో రూ.2,750 కోట్లను సేకరించాలని కంపెనీ చూస్తోంది. ఓఎఫ్ఎస్ కింద ప్రమోటర్ బీసీపీ ఏషియా2 టాప్‌కో పీటీఈ లిమిటెడ్ షేర్లను అమ్మనుంది. ఐపీఓ ద్వారా సేకరించిన ఫండ్స్‌ను ఐజీఐ బెల్జియం గ్రూప్, ఐజీఐ నెదర్లాండ్స్ గ్రూప్‌ను కొనుగోలు చేయడానికి వాడనున్నారు. నేచురల్ డైమండ్స్, ల్యాబ్‌లలో తయారైన డైమండ్స్, కలర్డ్ స్టోన్స్‌కు సర్టిఫికెట్‌ను కంపెనీ ఇష్యూ చేస్తుంది. మొబిలిటీ సర్వీస్‌లను అందించే ఈకాస్ (ఇండియా) మొబిలిటీ అండ్ హాస్పిటాలిటీ ఐపీఓలో ఒక్కో షేరుని రూ.318–334 ప్రైస్ రేంజ్‌లో అమ్మనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.601 కోట్లు సేకరించాలని కంపెనీ చూస్తోంది. కంపెనీ ఐపీఓ ఈ నెల 28 న ఓపెనై 30 న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 27 న అందుబాటులో ఉంటుంది. ఓఎఫ్ఎస్ కింద 1.8 కోట్ల షేర్లను అమ్మి రూ.601 కోట్లు సేకరించాలని కంపెనీ ప్రమోటర్లు రాజేష్ లుంబా, ఆదిత్య లుంబా చూస్తున్నారు. ఫ్రెష్‌గా షేర్లను ఇష్యూ చేయడం లేదు.

## రుణాలిచ్చేందుకు తగినన్ని నిధులు



డిపాజిట్లు, రుణాల వృద్ధి మధ్య వ్యత్యాసం పెరుగుతోందనే ఆందోళనలున్నా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు అలాంటి సమస్య లేదని ఎస్‌బీఐ ఛైర్మన్ దినేశ్ ఖరా పేర్కొన్నారు. రుణాల వృద్ధికి అవసరమయ్యే నిధులను సమకూర్చుకునే సామర్థ్యం బ్యాంకుకు ఉందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వ సెక్యూరిటీస్‌లో అదనంగా పెట్టిన మిగులు పెట్టుబడుల్లో కొంత మొత్తాన్ని ఉపసంహరించుకోనున్నట్లు పేర్కొన్నారు. నిధుల కోసం డిపాజిట్ల రేట్లను ఆకర్షణీయంగా మార్చడం కంటే కూడా, నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వ్యూహాలపైనే తాము ఎక్కువగా ఆధారపడుతున్నామని వివరించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి రూ.16 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయని, రుణాల మంజూరు కోసం ఇందులో కొంత భాగాన్ని ఉపసంహరించుకోనున్నట్లు ఖరా తెలిపారు. పెట్టుబడులపై కంటే కూడా రుణాలివ్వడం ద్వారానే అధిక రాబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దాదాపుగా రెండేళ్లుగా బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల వృద్ధి కంటే డిపాజిట్ల వృద్ధి తక్కువగా ఉంటోంది. ఎస్‌బీఐ వ్యాపారంలోనూ ఇదే ధోరణి కొనసాగుతోంది. అధిక ప్రతిఫలం ఇచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి నిధులను మళ్లించడం వల్లే డిపాజిట్లలో వృద్ధి నెమ్మదించినట్లు కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వడ్డీ రేట్ల కోతకు సమయం ఆసన్నమైంది..



ప్రామాణిక వడ్డీ రేట్లను త్వరలో తగ్గించనున్నట్లు అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ స్పష్టమైన సంకేతాలిచ్చారు. జాక్సన్ హోల్, వ్యోమింగ్‌లో శుక్రవారం జరిగిన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ కాన్సాస్ సిటీ వార్షిక సదస్సులో పావెల్ ప్రసంగించారు. ‘‘ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను సర్దుబాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. భవిష్యత్ ప్రయాణ దిశ స్పష్టంగా ఉంది. అయితే, వడ్డీ రేట్లను ఎప్పుడు తగ్గించాలి, ఎంత మేర తగ్గించాలనేది ముమ్ముందు విడుదల కానున్న స్థూల ఆర్థిక గణాంకాలు, భవిష్యత్ పరిణామాలు, లాభ, నష్టాల సమతుల్యత వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంద’’ని ఆయన అన్నారు. దేశం (అమెరికా)లో వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం క్రమంగా ఫెడ్ నియంత్రణ లక్ష్యమైన 2 శాతం దిశగా తగ్గుతూ వస్తోందన్న నమ్మకం పెరిగిందన్నారు. చారిత్రక గరిష్ఠానికి పెరిగిన ద్రవ్యోల్బణానికి కళ్లెం వేసేందుకు ఫెడ్ రిజర్వ్ 2022 మార్చి నుంచి 2023 జూలై మధ్యకాలంలో ప్రామాణిక వడ్డీ రేట్లను వరుసగా 11 సార్లు పెంచింది. దాంతో ఫెడ్ ప్రామాణిక రేట్ల శ్రేణి రెండు దశాబ్దాలకు పైగా గరిష్ఠ స్థాయి 5.25–5.50 శాతానికి చేరుకుంది. గడిచిన కొన్ని నెలల్లో అమెరికాలో ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గడంతో వచ్చే నెలలో ఫెడ్ రేట్లు తగ్గవచ్చని మార్కెట్లో ఊహాగానాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. పావెల్ తాజా వ్యాఖ్యలు ఆ అంచనాలకు మరింత బలం చేకూర్చాయి.

# హైదరాబాద్‌లో ఈస్ట్ వైపు చూడండి

నగరంలోని తూర్పు ప్రాంతంపైనా రియల్టర్లు దృష్టి సారించాలని, తమ ప్రభుత్వం రియల్ ఎస్టేట్?కు అన్ని విధాలా సహకరిస్తుందని రాష్ట్ర, ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్? బాబు అన్నారు. నగరంలోని నాగోల్?లో క్రెడాయ్?ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు ప్రాంతంలో రియల్టీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఏ కంపెనీ వచ్చినాఈస్ట్ వైపు నిర్మిస్తామని, ఐటీ హబ్?లు కూడా ఈస్ట్ హైదరాబాద్ వైపు వచ్చేలా చూస్తామని స్పష్టం చేశారు. స్టార్?హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల ఏర్పాటు గురించి ముఖ్యమంత్రితో చర్చిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఐటీ పార్క్‌ను నిర్మించడంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, క్రెడాయ్?కు ఎప్పుడూ తమ మద్దతు ఉంటుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్టాళ్లను పరిశీలించారు. హైదరాబాద్‌లో అన్ని రకాల వసతులున్నాయని.. డెవలపర్స్ ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లాగ తాము మాట మార్చబోమని.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాపర్టీ షోలో బండ్లగూడ(తూర్పు), బోడుప్పల్, ఘట్‌కేసర్, హబ్సిగూడ, కుషాయిగూడ, ఎల్‌బి నగర్, మన్సూరాబాద్, మేడిపల్లి, నాచారం, నాగారం, నాగోల్, పద్మారావునగర్, పీర్జాదిగూడ, పోచారం, సైదాబాద్, సైనిక్‌పురి, సరూర్‌నగర్, తార్నాక, ఉప్పల్, ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, విలాసవంతమైన భవనాలు, ప్లాట్లను ప్రదర్శిస్తున్నామని క్రెడాయ్? తెలిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ “చురుకైన పాలన వల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందుతోంది.

# అనిల్ అంబానీపై సెబీ ఐదేళ్ల బ్యాన్

అనిల్ అంబానీకి మార్కెట్ రెగ్యులేటరీ సెబీ షాకిచ్చింది. లిస్టెడ్ కంపెనీ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ నుంచి ఫండ్స్‌ను అక్రమంగా మళ్లించడడంతో ఐదేళ్ల పాటు మార్కెట్‌లో పాల్గొనకుండా నిషేధించింది. ఆయనతో పాటు మరికొంత మందిని బ్యాన్ చేసింది. అనిల్ అంబానీకి రూ.25 కోట్ల పెనాల్టీ వేసింది. లిస్టెడ్ కంపెనీలు లేదా సెబీ రిజిస్ట్రేషన్ పొందిన కంపెనీల్లో డైరెక్టర్‌గా లేదా కీలకమైన మేనేజింగ్ పొజిషన్లలో జాయిన్ కాకుండా చేసింది. వీటికి తోడు 24 కంపెనీలపై రూ.21 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు ఫైన్ విధించింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ ఆరు నెలల పాటు మార్కెట్‌లో పార్టిసిపేట్ చేయకుండా బ్యాన్ పెట్టింది. ఈ కంపెనీపై రూ. 6 లక్షల ఫైన్ వేసింది. ఈ అంశాలపై అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ స్పందించలేదు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ నుంచి ఫండ్స్‌ను తప్పుడు పద్ధతిలో మళ్లించారనే ఫిర్యాదులు రావడంతో ఆర్థిక సంవత్సరం 2018–19 లో జరిగిన ట్రాన్సాక్షన్లపై సెబీ దర్యాప్తు జరిపింది. రూల్స్‌ను ఉల్లంఘించారనే కోణంలో ఈ దర్యాప్తు కొనసాగింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌లోని కీలక పొజిషన్లలో ఉన్న అమిత్ బాప్నా, రవీంద్ర సుధల్కర్, పింకేశ్? ఆర్ షాలతో కలిసి కంపెనీ నుంచి ఫండ్స్‌ను మళ్లించడానికి అనిల్ అంబానీ పూనుకున్నారని సెబీ దర్యాప్తులో తేలింది. అనిల్ అంబానీకి చెందిన కంపెనీలకు లోన్లు ఇస్తున్నామనే ముసుగులో ఫండ్స్‌ను తరలించారు. ఇలాంటి పద్ధతులను ఆపాలని కంపెనీ బోర్డ్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కార్పొరేట్ లోన్లను తరచూ రివ్యూ చేస్తామని చెప్పినప్పటికీ, టాప్ మేనేజ్‌మెంట్ మాత్రం ఈ ఆదేశాలను పట్టించుకోలేదని తేలింది. అనిల్ అంబానీ నేతృత్వంలో కీలక పొజిషన్లలో పనిచేస్తున్నవారు కంపెనీ పనితీరును పట్టించుకోలేదని తెలుస్తోంది. ఇండివిడ్యువల్స్ ఈ మోసానికి పాల్పడ్డారు కాబట్టి మొత్తం కంపెనీని జవాబుదారీ చేయడం లేదని సెబీ వివరించింది. కొన్ని కంపెనీలు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ నుంచి ఇల్లీగల్‌గా లోన్లను పొందాయని, మరికొన్ని ఫండ్స్‌ను తరలించడంలో సాయపడ్డాయని పేర్కొంది. ‘ఈ మోసపూరిత స్కీమ్‌ను నోటీస్ నెంబర్ 2 ( అనిల్ అంబానీ) నడిపించగా, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌లో కీలక పొజిషన్లలో ఉన్నవారు నిర్వహించారు. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ నుంచి ఫండ్స్‌ను మళ్లించారు. అప్పుకు అర్హత లేని కంపెనీలకు లోన్లను ఇచ్చే రూపంలో ఫండ్స్ తరలించారు. ఈ లోన్లు పొందిన కంపెనీలతో అనిల్ అంబానీకి సంబంధం ఉన్నట్టు తేలింది’ అని సెబీ వివరించింది. అడాగ్ ఛైర్‌పర్సన్‌గా తనకున్న అధికారాన్ని వాడి సబ్సిడరీ కంపెనీ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌లో ఈ మోసపూరిత స్కీమ్ నడిపారని పేర్కొంది.



## గోల్డ్ బాండ్లకు కేంద్రం గుడ్‌బై!



కేంద్ర ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)కు గుడ్‌బై చెప్పనుందా? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వాటి జారీని ఇక నిలిపివేయనుందా?.. ఈ ప్రశ్నలకు అధికార వర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తున్నదిప్పుడు. ఎస్‌జీబీలు వ్యయభరితం, సంక్లిష్ట సాధనాలుగా మారడంతో వాటి అమ్మకాలకు దూరంగా ఉండాలన్న నిర్ణయానికి కేంద్రం వస్తున్నట్టు సంబంధిత వర్గాలు ప్రముఖ జాతీయ వార్తా చానెల్ సీఎన్‌బీసీ–టీవీ18తో అన్నాయి. కాగా, ఎస్‌జీబీలకు ఇన్వెస్టర్లలో నానాటికీ పెద్ద ఎత్తున డిమాండ్ పెరుగుతున్నది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 10 శాతం ఎక్కువ చెల్లించైనా కొనేందుకు ముందుకొస్తున్నారు. భౌతిక బంగారంతో పోలిస్తే నిల్వ, చోరి వంటి ఇబ్బందుల్లేకపోవడం, ఏటా స్థిరంగా 2.5 శాతం వడ్డీ రాబడులుండటం, పన్ను మినహాయింపులకూ వీలుండటమే ఇందుకు కారణం. ఇక ధరల విషయానికే వస్తే.. మార్కెట్‌లో బంగారం ధరలు ఏ స్థాయిలో పరుగులు పెడుతున్నాయో చూస్తూ నే ఉన్నాం. 2015తో పోల్చితే ఇప్పుడు బంగారం ధర 180 శాతం ఎగిసింది. దీంతో ఎస్‌జీబీల్లో పెట్టుబడులు పెట్టినవారికి విపరీతమైన లాభాలొస్తున్నాయి. 2015 నవంబర్‌లో తొలి విడుత బాండ్ల జారీ గ్రాము రూ.2,684 వద్ద జరిగింది. కానీ అదే బాండ్ కాలపరిమితి తీరినప్పుడు గ్రాముకు రూ.6,132 చెల్లిం చాల్సి వచ్చింది. ఇలా ప్రతీ విడుతలో మెచ్యూరిటీ చెల్లింపులకు ఖాజానాపై భారం పడుతూనే ఉన్నది. దీన్ని గుర్తించే ఇక ఈ బాండ్లు లాభసాటి కాదని ప్రభుత్వం వీటికి దూరంగా ఉండాలని చూస్తున్నదంటున్నారు.

## దేశమంతటా ఈ-కామర్స్?



ఈ–కామర్స్ రంగానికి మరింత చేయూతను ఇవ్వడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఈ–కామర్స్ ఎగుమతి హబ్‌లను (ఈసీఈహెచ్) ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిశ్రమ నుంచి ప్రతిపాదనలను కోరింది. ఇబ్బందులు లేని, వేగవంతమైన ఎగుమతి అనుమతులను జారీ చేస్తామని తెలిపింది. ఈసీఈహెచ్ కోసం సాఫ్ట్‌వేర్ అవసరాలతో సహా మరెన్నో అందుబాటులోకి వస్తాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ట్రేడ్ నోటీసులో తెలిపింది. ఈ హబ్‌ల నిర్వహణకు సంబంధించిన ముసాయిదా విధివిధానాలను రూపొందించినట్లు పేర్కొంది. ప్రతిపాదించిన ముసాయిదా పద్ధతుల ఆధారంగా, ప్రభుత్వం కొన్ని ఈసీఈహెచ్‌లను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని అనుకుంటోంది. ప్రభుత్వప్రైవేట్–భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో ఈ–కామర్స్ ద్వారా ఎగుమతులను ప్రోత్సహించడానికి ఈ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. తొలుత దేశంలో 1,0–15 హబ్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ హబ్‌లు సరిహద్దు ఈ–కామర్స్ కార్యకలాపాల కోసం కేంద్రంగా పనిచేస్తాయి. ఈ–కామర్స్? ఎగుమతుల కోసం త్వరగా అనుమతులు జారీ చేయడం, ఈ–కామర్స్ రిటర్న్స్ లేదా తిరస్కరణల కోసం సులభంగా తిరిగి దిగుమతి చేసుకోవడం, వివిధ సరిహద్దు ఈ–కామర్స్ వాటాదారులను ఒకే చోటకు తీసుకురావడానికి ఇలాంటి హబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ–కామర్స్ ద్వారా భారతదేశం చేసే ఎగుమతులు ఐదు బిలియన్ డాలర్లు మించడం లేదు. ఏటా చైనా 300 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతులు చేస్తోంది. రాబోయే సంవత్సరాల్లో ఎగుమతులను 50t100 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లే అవకాశం ఉందని కేంద్రం చెబుతున్నది. ఈసీఈహెచ్‌లో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది ఫుల్‌ఫిల్‌మెంట్ ఏరియా. ఇందులోని ప్యాకింగ్, లేబుల్ చేయడం, నిల్వ చేయడం వంటి పనులు జరుగుతాయి.


తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । ఆగస్టు । 25 । 2024


# శిఖర్ ధావన్ రిటైర్మెంట్...



టీమిండియా స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ సంచలన ప్రకటన చేశారు. క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు క్రికెటర్ శిఖర్ ధావన్.. దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌కు శిఖర్ ధావన్ శనివారం రిటైర్మెంట్ ప్రకటించాడు.అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటన చేశాడు శిఖర్ ధావన్. అభిమానుల కోసం ఒక భావోద్వేగ సందేశాన్ని పోస్ట్ చేసి... రిటైర్ అవుతున్నట్లు తన నిర్ణయాన్ని ప్రకటించాడు ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ శిఖర్ ధావన్.ధావన్ చివరిసారిగా 2022లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు తరపున ఆడాడు. అయితే, టీమిండియా స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ గత రెండేళ్లలో శుభ్‌మన్ గిల్, ఇతర యువ ఓపెనింగ్ బ్యాటర్‌ల కారణంగా తన స్థానాన్ని కోల్పోయాడు. దేశం కోసం ఆడటం నా కల.. నిజమైందని తన రిటైర్మెంట్ ప్రకటన వీడియోలో తెలిపారు శిఖర్ ధావన్. ముందుకు సాగాల్సిన సమయం వచ్చింది.. నాకు మద్దతుగా నిలిచిన కుటుంబానికి, చిన్ననాటి కోచ్‌లకు, బీసీసీఐకి, డీడీసీఏకి కృతజ్ఞతలు అంటూ ఎమోషనల్ అయ్యారు శిఖర్ ధావన్. ఇక శిఖర్ ధావన్ కెరీర్ విషయానికి వస్తే.. టీమిండియా తరపున 34 టెస్టులు ఆడి 2315 రన్స్ చేశాడు ధావన్. అటు 167 వన్డేలు ఆడి 6793 రన్స్ చేశాడు ధావన్. 68 టీ20 లు ఆడి 1759 రన్స్ చేశాడు ధావన్. ఇక తాజా ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న శిఖర్ ధావన్.. రెండు మ్యాచులు మాత్రమే ఆడాడు. గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. భుజం గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడని మనకు తెలిసిందే. దీంతో ధావన్ స్థానంలో సామ్ కరన్‌కు కెప్టెన్సీ దక్కింది. గాయం నుంచి కోలుకున్నా ధావన్ ను పక్కన పెట్టింది పంజాబ్ టీం. అతని అత్యుత్తమ 50 ఓవర్ల ఫార్మాట్‌లో అతను 44.11 సగటుతో 6793 పరుగులు చేశాడు. అతను తన 2315 టెస్ట్ పరుగులకు 40.61 సగటుతో ఉన్నాడు.

## డైమండ్ లీగ్‌లో నీరజ్ సీజన్ బెస్ట్ త్రో



లాసన్నె వేదికగా జరిగిన డైమండ్ లీగ్ జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా రెండో స్థానంలో నిలిచాడు. శుక్రవారం జరిగిన జావెలిన్ త్రో.. ఆరో ప్రయత్నంలో నీరజ్ తన జావెలిన్‌ను 89.49మీటర్ల దూరం విసిరాడు. ఈ సీజన్‌లో నీరజ్‌కు ఇదే అత్యుత్తమ త్రో. పారిస్ ఒలింపిక్స్‌లో నీరజ్ 89.45మీటర్ల దూరం విసిరి రెండోస్థానంలో కాంస్య పతకం కైవసం చేసుకోగా.. డైమండ్ లీగ్‌లో ఆ ఫీట్‌ను సవరించాడు. ఇక 2022లో స్టాకహోమ్ వేదికగా జరిగిన డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా జావెలిన్‌ను 89.94 మీటర్ల దూరం విసిరాడు. ఇదే అతని కెరీర్‌లో బెస్ట్ త్రో. నిజానికి లాసన్నె డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా తొలి ఐదు ప్రయత్నాలను ఆశించినస్థాయిలో వేయలేకపోయాడు. తొలి అయిదు ప్రయత్నాల్లో 82.10మీ, 83.21మీ, 83.13మీ, 82.34మీ, 85.58మీ. దూరం విసిరాడు. గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ ఈ సీజన్‌లో మీట్ రికార్డు క్రియేట్ చేశాడు. అతను 90.61 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరాడు. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 87.08 మీటర్ల దూరం విరిసి మూడవ స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో ఆండర్సన్ 88.54మీ.తో కాంస్య పతకం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆ ఒలింపిక్స్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఆర్షాద్ నదీమ్ 92.97మీ. త్రో చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పడంతోపాటు స్వర్ణ పతకం ఎగరేసుకుపోయాడు. జులియన్ వెబెర్ పారిస్‌లో 87.40మీ.తో 6వ స్థానానికే పరిమితమైనా.. డైమండ్ లీగ్‌లో మూడోస్థానంలో నిలిచాడు. ఈ టోర్నీకి పాకిస్తాన్ స్టార్ త్రోయర్ ఆర్షాద్ నదీమ్ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఐసీసీ పీఠంపై జై షా గురి!

బీసీసీఐ సెక్రెటరీ జై షా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్ పదవిపై గురి పెట్టారు.గ్రెగ్ బార్క్‌లే తర్వాత ఐసీసీ తదుపరి ఛైర్మన్ కోసం జై షా ప్రధాన అభ్యర్థిగా పోటీ పడతారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. పలు దేశాల క్రికెట్ బోర్డుల మద్దతు ఉండటంతో షా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందని బోర్డు నమ్మకంగా ఉందని అంటున్నాయి. క్రికెట్ బాడీ చీఫ్ పదవికి పోటీ చేసేందుకు అర్హులైన ఐసీసీ డైరెక్టర్లు (16 మంది) ఈనెల 27వ తేదీ లోపు నామినేషన్లు వేసుకోవచ్చు. జై షాకు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా బోర్డులు మద్దతు ఇవ్వనున్నాయి. ప్రస్తుత ఛైర్మన్ గ్రెగ్ మూడో టర్మ్ ఆ పోస్టులో ఉండేందుకు అర్హుడే అయినా తను తిరిగి పోటీ చేయడం లేదు. దాంతో, జై షాకు మార్గం సుగమం కానుంది. ఒకవేళ 36 ఏండ్ల షా గెలిస్తే యంగెస్ట్ ఐసీసీ ఛైర్మన్ గా రికార్డు సృష్టిస్తారు. గతంలో ఇండియా నుంచి జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, ఎన్. శ్రీనివాసన్, శశాంక్ మనోహర్ ఈ పదవిలో పని చేశారు. ప్రస్తుతం బీసీసీఐ నియమించిన ఐసీసీ డైరెక్టర్‌గా ఉన్న షా.. ఐసీసీలో అత్యంత కీలకమైన ఫైనాన్స్, కమర్షియల్ అఫైర్స్ సబ్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఒకవేళ జై షా ఐసీసీ ఛైర్మన్ అయితే బీసీసీఐ సెక్రటరీ పోస్టు ఖాళీ అవ్వనుంది. మరో ఏడాది కాలం ఉన్న ఈ పదవిని చేపట్టేందుకు రాజీవ్ శుక్లా, ఆశీష్ షేలర్, అరుణ్ ధూమల్ పేర్లు వినిపిస్తున్నాయి.



## మరోసారి తండ్రి కానున్న రోహిత్..?



ప్రస్తుతం టీమిండియా జట్టుకు క్రికెట్ నుండి సుదీర్ఘ విరామం లభించింది. ఈ సమయంలో ప్రతి ఒక్క టీమిండియా క్రికెట్ ఆటగాడు వారి కుటుంబంతో సరదాగా సమయాన్ని గడుపుతున్నారు.ఇకపోతే టి20 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టి20 ఫార్మేట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఇక తాజాగా ముగిసిన శ్రీలంక టూర్లో రోహిత్ శర్మ వన్డేలకు మాత్రమే కెప్టెన్ గా వ్యవహరించాడు. తర్వాత బంగ్లాదేశ్ సిరీస్ లో అతడు ఆడనున్నాడు. ప్రస్తుతం లాంగ్ బ్రేక్ దొరకడంతో ఆయన వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్నాడు. ఇదే క్రమంలో తాజాగా రోహిత్ శర్మ తన భార్య రితికతో కలిసి %జజూూ% క్రికెటర్ రేటింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ ఈవెంట్ లో రోహిత్ శర్మ భార్య రితికను చూసిన సోషల్ మీడియా వినియోగదారులు.. రితిక మళ్లీ కడుపుతో ఉన్నట్లు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె చిన్నపాటి బేబీ బంప్ తో ఉన్నట్లు ఈ వీడియోలో కనబడుతుంది. అయితే ఈ విషయం రోహిత్ శర్మ నేరుగా స్పందిస్తే తప్ప.. అది నిజమా..? అబద్దమా..? అన్న విషయం తెలుస్తుంది. ఇక ఈ వీడియో చూసిన సోషల్ మీడియా వినియోగదారులు.. అతి త్వరలోనే రోహిత్ జోడి జూనియర్ హిట్ మ్యాన్ కు జన్మ ఇవ్వబోతున్నట్లు కామెంట్ చేస్తున్నారు. రోహిత్ 2015లో రితిక ను వివాహం చేసుకోగా.. 2022 లో కూతురు సమైరా పుట్టింది.

## ఒకే మ్యాచ్‌లో మూడుసార్లు 'టై'..



సాధారణంగా క్రికెట్ మ్యాచ్‌లో ఇరు జట్లు ఒకే స్కోరును చేస్తే.. ఆ మ్యాచ్ టై అవుతుంది. మళ్లీ తిరిగి సూపర్ ఓవర్ పెడుతారు. అలా.. ఒకే మ్యాచ్?లో మూడుసార్లు టై అయింది. ఇంతకీ ఎక్కడా.. ఏ మ్యాచ్ అనుకుంటున్నారా.. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ మహారాజా టీ20 ట్రోఫీలో భాగంగా జరుగుతున్న 17వ మ్యాచ్.. శుక్రవారం బెంగళూరు బ్లాస్టర్స్, హుబ్లీ టైగర్స్ మధ్య మూడుసార్లు టై అయింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న హుబ్లీ టైగర్స్ 20 ఓవర్లలో 164 పరుగులు చేసింది. బెంగళూరు బ్లాస్టర్స్ ముందు 165 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే బెంగళూరు బ్లాస్టర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. దీంతో.. మ్యాచ్ టై అయింది. ఈ క్రమంలో సూపర్ ఓవర్‌కు వెళ్లారు. అయితే ఇక్కడ కూడా రెండుసార్లు సూపర్ ఓవర్ టై అయింది. ఆ తర్వాత మూడో సూపర్ ఓవర్‌లో చివరి బంతికి హుబ్లీ టైగర్స్ జట్టు విజయం సాధించింది. కాగా.. మొదటిసారి మ్యాచ్ టై అయిన తర్వాత రెండు జట్లు సూపర్ ఓవర్ ఆడాయి. అందులో కూడా టైగా ముగిసింది. బెంగళూరు బ్లాస్టర్స్ తొలి సూపర్ ఓవర్‌లో 11 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ క్రమంలో.. బరిలోకి దిగిన హుబ్లీ జట్టు 10 పరుగులు మాత్రమే చేసింది. దీంతో.. టైగా ముగిసింది. మళ్లీ రెండో సూపర్ ఓవర్ జరగ్గా ఇందులో హుబ్లీ తొలుత బ్యాటింగ్ చేసి 8 పరుగులు చేసింది. బెంగళూరు జట్టు కూడా ఒక వికెట్ కోల్పోయి 8 పరుగులు చేసింది. ఆ తర్వాత మూడో సూపర్ ఓవర్‌లో బెంగళూరు బ్లాస్టర్స్ 13 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఈ క్రమంలో.. హుబ్లీ జట్టు సూపర్ ఓవర్‌లో చివరి బంతికి ఫోర్ కొట్టి 13 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. కాగా.. రెండు సూపర్ ఓవర్లు కూడా టైగా ముగిసిన తర్వాత.. మూడో సూపర్ ఓవర్ లో మ్యాచ్ ఫలితం తేలింది.

## అరంగేట్రం టెస్ట్‌లోనే స్మిత్ సెంచరీ



ఇంగ్లండ్-శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న తొలిటెస్ట్ రసపట్టుగా నడుస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 358పరుగులకు ఆలౌటైన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంకను 95పరుగుల్లోపే నాలుగు వికెట్ల పడకొట్టి పట్టు బిగిస్తోంది. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 259పరుగులతో మూడోరోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ జట్టు 358పరుగులకు ఆలౌటైంది. అరంగేట్రం టెస్ట్‌లోనే జెమీ స్మిత్(111) సెంచరీతో కదం తొక్కాడు. వోక్స్(25), అట్కిన్సన్(20), వుడ్(22) కూడా బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో ఇంగ్లండ్‌కు 122పరుగుల ఆధిక్యత లభించింది. శ్రీలంక బౌలర్లు అసితా ఫెర్నాండోకు నాలుగు, ప్రభాత్ జయసూరియకు మూడు, విశ్వ ఫెర్నాండోకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక జట్టు 98పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయానికి శ్రీలంక జట్టు ఇంకా 24పరుగులు వెనుకబడి ఉంది. క్రీజ్‌లో మాథ్యూస్(43), కమిందు(2) ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లు వోక్స్, అట్కిన్సన్, వుడ్, పాట్స్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

## బంగ్లా క్రికెటర్ షకీబ్‌పై హత్యా కేసు నమోదు



బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ హత్య కేసు నమోదైనట్లు ఢాకా మీడియా కథనాలు వెల్లడించాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటీవల బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనల్లో రూబెల్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అతడి తండ్రి రఫీకుల్ ఇస్లామ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమారుడి మరణానికి మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వమే కారణమని ఆరోపించాడు. ఆయన ఫిర్యాదు ఆధారంగా షేక్ హసీనా సహా 154 మందిపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. ఇందులో షకీబ్ 28వ నిందితుడిగా ఉన్నాడు. బంగ్లాదేశీ ప్రముఖ నటుడు ఫెర్దూస్ అహ్మద్‌ను కూడా ఇందులో 55వ నిందితుడిగా పేర్కొన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్ ఆడుతున్న షకీబ్.. ఈ వార్తపై స్పందించకపోవడం విమర్శలకు దారితీసింది. "అల్లర్ల కారణంగా చోటుచేసుకున్న మరణాలకు.. ఓ చట్టసభ్యుడిగా అతడు బాధ్యత వహించాల్సిందే. అతడు ఎందుకు మౌనంగా ఉంటున్నాడో స్వదేశానికి వచ్చి వివరణ ఇవ్వాలి" అనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ అతడిపై హత్య కేసు నమోదవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## పారిస్ పారా ఒలింపిక్స్‌లోనూ వీరు సత్తా చాటేనా..!



పారిస్ పారా ఒలింపిక్స్‌లో అందరి దృష్టి వీరిపైనే నెలకొంది. ముఖ్యంగా ఆర్చరీ విభాగంలో శీతల్ దేవిపైనే ప్రధానంగా నెలకొంది. 2022 ఆసియా పారా గేమ్స్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన శీతల్.. ఈ ఒలింపిక్స్‌లో పతకం దక్కడం ఖాయం కనబడుతోంది. రెండు చేతులు లేకపోయినా.. కాళ్ల సాయంతో బాణాలను నిర్ణీత గమ్యానికి చేర్చడంలో దిట్ట శీతల్ దేవి. ఆసియా పారా క్రీడల్లో ఆమె రెండు స్వర్ణ పతకాలతో సత్తా చాటి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఇక రాజస్తాన్‌కు చెందిన అవని లఖేరా రైఫిల్ షూటింగ్ విభాగంలో, పురుషుల ఎఫ్-64 విభాగంలో సుమిత్ అంటిల్, బ్యాడ్మింటన్‌లో కృష్ణ నగర్, పారా పిస్టల్ షూటింగ్‌తోపాటు 50మీ. మిక్స్‌డ్ పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో మనీష్ నర్వాల్ పతకాలు సాధించగల అథ్లెట్లు. వీరంతా 2020 టోక్యో పారా ఒలింపిక్స్, ఆసియా పారా క్రీడల్లో పతకాలు సాధించినవారే.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కల్కి-2 లో ప్రభాస్‌ను మరింత బెస్ట్‌గా చూపిస్తాం

### అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్






బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు. 'నార్త్–సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. కల్కి రెండోభాగం కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. అందులో ప్రభాస్‌ను బెస్ట్‌గా చూపిస్తాను అని రాసుకొచ్చారు. ప్రపంచంలో చాలామంది మనల్ని ద్వేషిస్తారు. కానీ, మనం వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్లాలి అని నాగ్‌అశ్విన్ చెప్పారు. ప్రభాస్ కూడా ఇదే మాట అంటుంటారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం గా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ అంశంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు అందరికీ ఉన్నప్పటికీ, అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

# ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ్



మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. సాఫీగా సాగిన సర్జరీ అనంతరం విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యాను. తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గోన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.

# ఆగ్రా సన్నివేశాలు వైరల్

### సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ




రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# సరిపోదా శనివారం 29న విడుదల సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటన

నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' .. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ జ/о సర్టిఫికెట్ ఇచ్చింది. అలాగే 2 గంటల 35 నిమిషాలు రన్ టైం అని నాని చెప్పగా.. వెనక నుంచి ఎస్‌జే సూర్య వచ్చి ప్లస్ 15 మినిట్స్ అంటాడు. మొత్తం 2 గంటల 50 నిమిషాలు అంటే సుందరానికి కూడా ఇదే రన్ టైం కదా అంటూ ఎస్‌జే సూర్య అనగా.. అంటే కాదు.. 'సరిపోదా శనివారం' అంటూ నాని అనడం ఇది ఒక యాక్షన్ మూవీ అండ్ లవ్ స్టోరీ అంటూ వీడియోను వదిలారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com